ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 15.05.2025 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ఉత్తరప్రదేశ్ లో సెమీ కండక్టర్ యూనిట్ ను నెలకొల్పాలనే కేంద్ర మంత్రి మండలి నిర్ణయం అభివృద్ధికి, ఆవిష్కరణలకు ఊతమిస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.
2. ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో కర్రెగుట్ట పై గత కొన్ని రోజులుగా జరిగిన మావోయిస్టు వ్యతిరేక చర్యల్లో 16 మంది మహిళలు సహా 31 మంది మావోయిస్టులు మరణించారు.
3. టర్కీలోని ఇస్తాంబుల్‌లో ఈరోజు జరగే రష్యా-ఉక్రెయిన్ శాంతి చర్చలకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ హాజరు కావడం లేదని ఆ దేశం ప్రకటించింది.
4. పాకిస్తాన్ జెండాలు, సంబంధిత వస్తువుల అమ్మకాలపై పలు ఈ- కామర్స్ సంస్థలకు కేంద్ర వినియోగదారుల రక్షణ అథారిటీ CCPA నోటీసులు జారీ చేసింది.

-----------------------------------------

**Ashwini Vaishnaw**

ఉత్తరప్రదేశ్‌లోని జెవార్ విమానాశ్రయం సమీపంలో ఏర్పాటు చేయనున్న సెమీకండక్టర్ యూనిట్‌కు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. సమాచార ప్రసార

శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ నిన్న న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ .. హెచ్‌సిఎల్ ఫాక్స్ కాన్ జాయింట్ వెంచర్‌తో కలిసి, ఇండియా సెమీకండక్టర్ మిషన్ కింద ఈ యూనిట్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జెవార్‌లోని కొత్త సెమీకండక్టర్ యూనిట్ - 3 వేల 700 కోట్ల రూపాయల పెట్టుబడులను ఆకర్షిస్తుందని మంత్రి చెప్పారు.

**--------- బైట్ అశ్విని వైష్ణవ్ -------**

ఐదు సెమీకండక్టర్ యూనిట్లు ఇప్పటికే నిర్మాణ దశలో ఉన్నాయని, ఈ ఆరవ యూనిట్‌తో కీలకమైన సెమీకండక్టర్ పరిశ్రమను అభివృద్ధి చేయడానికి భారత్ ముందుకు సాగుతుందని అశ్విని వైష్ణవ్ అన్నారు. 270 శిక్షణా సంస్థలకు చెందిన విద్యార్థులు 70 అంకుర పరిశ్రమలకు చెందిన ఔత్సాహిక వ్యాపార వేత్తలు ప్రపంచస్థాయి అధునాతన సాంకేతిక పరిజ్ఞానానికి రూపకల్పనలు నూతన ఉత్పత్తులను అభివృద్ధి చేయడంపై కృషి చేస్తున్నారని మంత్రి ఈ సందర్భంగా తెలియజేశారు.

ఇదిలా ఉండాగా ఉత్తరప్రదేశ్ లో సెమీ కండక్టర్ యూనిట్ ను నెలకొల్పాలనే కేంద్ర మంత్రి మండలి నిర్ణయం అభివృద్ధికి, ఆవిష్కరణలకు ఊతమిస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.

**NSD**

-----------------------------

**CHHATTISGARH-MAOISTS**

తెలంగాణ సరిహద్దు రాష్ట్రం ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో ఉన్న కర్రెగుట్ట పై గత 21 రోజులుగా జరిగిన మావోయిస్టు వ్యతిరేక చర్యలో 16 మంది మహిళలతో సహా 31 మావోయిస్టులు మరణించారు. నిన్న బీజాపూర్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో, కేంద్ర రిజర్వ్ పోలీస్ దళం CRPF - డైరెక్టర్ జనరల్ - జ్ఞానేంద్ర ప్రతాప్ సింగ్, ఛత్తీస్‌గఢ్ పోలీస్ డైరెక్టర్ జనరల్ - అరుణ్ దేవ్ గౌతమ్, బీజాపూర్ పోలీస్ సూపరింటెండెంట్ - జితేంద్ర కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. ఏప్రిల్ 21 నుండి ఈ నెల 11 వరకు నిర్వహించిన ఈ ఆపరేషన్‌లో మొత్తం 21 ఎన్‌కౌంటర్లు జరిగాయని తెలిపారు. ఈ కాలంలో భారీ మొత్తంలో ఆయుధాలు, మందుగుండు సామాగ్రి స్వాధీనం చేసుకున్నామని, దీనితో పాటు, 214 బంకర్‌లు, మావోయిస్టుల రహస్య స్థావరాలు ధ్వంసం చేశామని, సుమారు 12 వేల కిలోల రేషన్ కూడా స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఈ ఆపరేషన్‌లో మరణించిన మావోయిస్టులలో 28 మందిని గుర్తించామని, వారిపై కోటి 72 లక్షల రూపాయల రివార్డు ఉందని చెప్పారు.

కాగా వచ్చే ఏడాది మార్చి 31 నాటికి భారత్ ను నక్సల్ రహితంగా చేయాలనే సంకల్పంలో ఈ ఆపరేషన్ చారిత్రాత్మక విజయం అని ఒక సామాజిక మాధ్యమం పోస్ట్ లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు.

**NSD**

------------------------------

**PM-NAXALISM**

ఇదిలా ఉండగా నక్సలిజాన్ని కూకటివేళ్లతో సహా రూపుమాపడానికి చేస్తున్న ప్రయత్నాలు సరైన దిశలో సాగుతున్నాయని భద్రతా బలగాల విజయం

సూచిస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా సామాజిక మాధ్యమ పోస్టులో చేసిన పోస్టుకు స్పందిస్తూ నక్సల్ ప్రభావిత ప్రాంతాల్లో శాంతి నెలకొల్పడానికి ఆ  ప్రాంతాలను అభివృద్ధి స్రవంతికి అనుసంధానించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.

**NSD**

-------------------------------

**MORN. RUSSIA - UKRAINE TALKS**

టర్కీలోని ఇస్తాంబుల్‌లో ఈరోజు జరగనున్న రష్యా, ఉక్రెయిన్ మధ్య ప్రత్యక్ష శాంతి చర్చలకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ హాజరు కావడం లేదని ఆ దేశం ప్రకటించింది. ఆయనకు బదులుగా, అధ్యక్ష సహాయకుడు వ్లాదిమిర్ మెడిన్స్కి రష్యన్ ప్రతినిధి బృందానికి నాయకత్వం వహిస్తారని రష్యా ధృవీకరించింది. ప్రతినిధి బృందంలోని ఇతర సభ్యులలో ఉప విదేశాంగ మంత్రి మిఖాయిల్ గలుజిన్, జనరల్ స్టాఫ్ డైరెక్టర్ ఇగోర్ కోస్ట్యుకోవ్   ఉప రక్షణ మంత్రి అలెగ్జాండర్ ఫోమిన్ ఉన్నారు. అంతకుముందు, ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్స్కీ రష్యా అధ్యక్షుడు అంగీకరిస్తే   పుతిన్‌ను వ్యక్తిగతంగా కలవడానికి తన సంసిద్ధతను వ్యక్తం చేశారు, అలాంటి ముఖాముఖి సమావేశం జరగడానికి తాను చేయగలిగినదంతా చేస్తానని జెలెన్ స్కీ పేర్కొన్నారు.

**NSD**

------------------------------

**BREAK**

ఆకాశవాణి జాతీయ వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

-----------------------

**Jyotiraditya Scindia**

న్యూఢిల్లీలోని భారత్ మండపంలో మే 23-24 తేదీల్లో జరగనున్న రైజింగ్ నార్త్ ఈస్ట్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ కోసం చేస్తున్న సన్నాహాల్లో భాగంగా కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా ఈశాన్య ప్రాంతాల అభివృద్ధి పయనాన్ని నిన్న ప్రముఖంగా ప్రస్తావించారు. ఈ శిఖరాగ్ర సమావేశం ఎనిమిది ఈశాన్య రాష్ట్రాలలో పెట్టుబడి అవకాశాలను వివరిస్తుందని, పర్యాటకం, ఆరోగ్య సంరక్షణ, వాణిజ్యం, క్రీడలు, విలువ ఆధారిత వ్యవసాయం, వ్యాపార నిర్వహణ లాంటి ఆరు ఇతివృత్తాలపై సమావేశాలను నిర్వహిస్తుందని సింధియా చెప్పారు. ప్రారంభ సమావేశానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షత వహించనుండగా, హోంమంత్రి అమిత్ షా ముగింపు సమావేశానికి అధ్యక్షత వహిస్తారని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు అవగాహన ఒప్పందాలు, ఆసక్తి లేఖలు మార్పిడి జరుగుతుందని, ఈ ప్రాంతం సామర్థ్యాన్ని తెలుసుకోవడంలో ఇది ఒక మైలురాయి అని సింధియా అన్నారు.

**NSD**

------------------------------

**CCPA - PAK FLAG**

పాకిస్తాన్ జెండాలు,  సంబంధిత వస్తువుల అమ్మకాలపై అమెజాన్ ఇండియా, ఫ్లిప్‌కార్ట్, యూబై ఇండియా, Etsy, ఫ్లాగ్ కంపెనీ, ఫ్లాగ్ కార్పొరేషన్‌లకు కేంద్ర వినియోగదారుల రక్షణ అథారిటీ నోటీసులు జారీ చేసింది. ఇటువంటి సభ్యతలేని చర్యలను సహించబోమని, ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లు అటువంటి కంటెంట్ మొత్తాన్ని వెంటనే తొలగించి జాతీయ చట్టాలకు కట్టుబడి ఉండాలని ఆదేశించామని  కేంద్ర వినియోగదారుల వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి సామాజిక మాధ్యమం పోస్ట్ లో పేర్కొన్నారు.

**NSD**

------------------------------

**Jawaharlal Nehru University**

ఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం టర్కీలోని ఇనోను విశ్వవిద్యాలయంతో చేసుకున్న అవగాహన ఒప్పందాన్ని నిలిపివేసింది. జాతీయ భద్రతా అంశాలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు JNU ఒక సామాజిక మాధ్యమం  పోస్ట్‌లో తెలిపింది. ఈ ఒప్పందం ప్రకారం, ఇతర ప్రణాళికలతో పాటు అధ్యాపకులు  విద్యార్థుల మార్పిడి లాంటి కార్యక్రమాలు ఉన్నాయి.

**NSD**

------------------------------

**IMD-WEATHER**

రానున్న 2 రోజుల్లో అస్సాం, మేఘాలయలో అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. అలాగే అరుణాచల్ ప్రదేశ్, నాగాలాండ్,

మణిపూర్, మిజోరం, త్రిపురలోని కొన్ని ప్రదేశాలలో భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. కొంకణ్, గోవా, మధ్య మహారాష్ట్ర మరాఠావాడలలో ఉరుములు, మెరుపులు ఈదురుగాలులతో కూడిన తేలికపాటి నుండి ఒక మాదిరి వర్షాలు కురిసే అవకాశం ఉందని  వాతావరణ శాఖ శాస్త్రవేత్త అఖిల్ శ్రీవాస్తవ చెప్పారు.

**NSD**

------------------------------

**ISRAEL-GAZA**

గాజాలోని ఉత్తర దక్షిణ ప్రాంతాల్లో ఇజ్రాయెల్ నిన్న జరిపిన వైమానిక దాడుల్లో 70 మంది చనిపోయారు. హమాస్ ఓడిపోయేదాకా పాలస్తీనా భూతలంలో ఇజ్రాయెల్ ఎదురుదాడులు నిలిపివేయడం జరగదని ఆ దేశ ప్రధానమంత్రి బెంజమన్ నెతన్యాహు పేర్కొన్న ఒక రోజు తర్వాత ఈ దాడులు జరిగాయి. ఒక్క ఉత్తర గాజాలోని జవాలియా పరిసర ప్రాంతాల్లో జరిగిన దాడుల వల్ల కనీసం 50 మంది చనిపోయి ఉంటారని గాజా ఆసుపత్రులు ఆరోగ్య మంత్రిత్వశాఖ తెలిపింది. ఇదిలా ఉండగా సోమవారం నాడు హమాస్ ఒక ఇజ్రాయెలీ అమెరికన్ బంధీని విడుదల చేసింది. ఇజ్రాయెల్ సైనిక దళం నిన్న జబాలియాలో ఉగ్రవాదులు మౌలిక సదుపాయాలు రాకెట్ లాంచర్లు ఉన్నాయనే నెపంతో ఆ ప్రాంత వాసులను ఖాళీ చేయాల్సిందిగా హెచ్చరించింది.

**NSD**

------------------------------

**Operation Sindoor**

ఆపరేషన్ సింధూర్ భారతదేశ సీమాంతర ఉగ్రవాదానికి వ్యతిరేకంగా స్పందించడంలో ఒక మలుపుగా నిలిచిందని, ఇది దృఢమైన సైనిక వ్యూహం వైపు చెప్పుకోదగ్గ మార్పును సూచిస్తోందని, భారత్ చేపట్టిన వైమానిక ప్రచారం, అదే సమయంలో పాకిస్తాన్ వైపు నుండి విశ్వసనీయ ప్రతి చర్యలు లేకపోవడం, భారీ నష్టాల తర్వాత చివరికి కాల్పుల విరమణ కోసం అభ్యర్థించడాన్ని గమనించిన అంతర్జాతీయ విశ్లేషకుడు టామ్ కూపర్ "ఇది భారతదేశ స్పష్టమైన విజయం" గా పేర్కొన్నారు.

**NSD**

------------------------------

**Khelo India**

ఖేలో ఇండియా యువజన క్రీడల్లో న్యూఢిల్లీలో జరుగుతున్న క్రీడల భాగం నిన్న ఇందిరా గాంధీ ఇండోర్ స్టేడియంలో జరిగిన జిమ్నాస్టిక్స్ ఫైనల్స్ తో ముగిసింది. ఈ సంవత్సరం, న్యూఢిల్లీ షూటింగ్, సైక్లింగ్ జిమ్నాస్టిక్స్ ఈవెంట్‌లకు ఆతిథ్యం ఇవ్వగా, మిగిలిన పోటీలు బీహార్‌లో జరిగాయి. జిమ్నాస్టిక్స్ ఈవెంట్‌ల చివరి రోజున, ఉత్తరప్రదేశ్‌కు చెందిన హర్షిత్ డి తెలంగాణకు చెందిన నిషికా అగర్వాల్ అత్యుత్తమ ప్రదర్శన చూపారు.

**NSD**

------------------------------

**INDIA UN TERROR**

ఐక్య రాజ్య సమితి 1267 సాంక్షన్స్ కమిటీ పర్యవేక్షణ బృందం, సమితిలోని ఇతర భాగస్వామ్య దేశాలతో భారత్ కు చెందిన సాంకేతిక బృందం ఈ రోజు న్యూయార్క్

లో సమావేశమవుతుంది. ఈ బృందం ఐక్య రాజ్య సమితిలోని కౌంటర్ టెర్రరిజం కమిటీ ఎగ్జిక్యూటివ్ కార్యాలయం కూడా సందర్శిస్తారని అధికార వర్గాలు తెలిపాయి.

**NSD**

------------------------------

**ఎండ్**

ఆకాశవాణి వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

-----------------------

**MORN. RUSSIA - UKRAINE TALKS**

Russia has announced that President Vladimir Putin will not attend the direct peace talks between Russia and Ukraine, scheduled to take place today in Istanbul, Türkiye. Instead, the Kremlin has confirmed that Presidential Aide Vladimir Medinsky will lead the Russian delegation. Other members of the delegation include Deputy Foreign Minister Mikhail Galuzin, General Staff Director Igor Kostyukov, and Deputy Defense Minister Alexander Fomin. Earlier, Ukrainian President Volodymyr Zelensky had expressed his willingness to meet Mr. Putin in person if the Russian leader agreed, stating that he would do everything possible to make such a face-to-face meeting happen.

**CCPA - PAK FLAG**

Central Consumer Protection Authority has issued notices to Amazon India, Flipkart, Ubuy India, Etsy, the Flag Company and the Flag Corporation over

the sale of Pakistani flags and related merchandise. In a social media post, Union Consumer Affairs Minister Pralhad Joshi said, such insensitivity will not be tolerated. He said, E-commerce platforms have been directed to immediately remove all such content and adhere to National laws.

### Jyotiraditya Scindia

Union Minister Jyotiraditya Scindia today highlighted the Northeast’s growth journey at the curtain-raiser for the Rising Northeast Investors Summit, set for May 23-24 at Bharat Mandapam in New Delhi. Scindia said the summit will spotlight investment opportunities across eight northeastern states, featuring six thematic sessions on tourism, healthcare, trade, sports, agri-value chains, and entrepreneurship. Prime Minister Narendra Modi will chair the inaugural session, while Home Minister Amit Shah will lead the valedictory session. MoUs and Letters of Intent will be exchanged during the event, Scindia said, calling it a milestone in realizing the region’s potential.

### Jawaharlal Nehru University

Jawaharlal Nehru University in Delhi has suspended a memorandum of understanding with Turkey's Inonu University. In a social media post, JNU said that the decision was taken in view of national security considerations. Under the MoU, there were plans for faculty and student exchange programmes, among other initiatives.

### Operation Sindoor

Operation Sindoor marked a turning point in India’s response to cross-border terrorism, showcasing a shift toward assertive military strategy. International analyst Tom Cooper called the air campaign a "clear-cut

victory," noting Pakistan’s lack of credible retaliation and eventual request for a ceasefire after heavy losses.

## Khelo India

The New Delhi's part of Khelo India Youth Games concluded today with the finals of Gymnastics held at the Indira Gandhi Indoor Stadium. This year, New Delhi hosted the Shooting, Cycling, and Gymnastics events, while the remaining competitions took place in Bihar. On the final day of the gymnastics events, Harschit D from Uttar Pradesh and Telangana's Nishika Aggarwal stood out as top performers.

## Chhattisgarh operation

Thirty one Maoists, including 16 female Maoists, have been killed in anti-Maoist operation in Chhattisgarh. In a press conference held in Bijapur yesterday, Central Reserve Police Force-CRPF Director General Gyanendra Pratap Singh, Chhattisgarh Director General of Police Arun Dev Gautam and Bijapur Superintendent of Police Jitendra Kumar Yadav said that the operation lasted for about twenty one days on Karregutta hill situated on the Telangana border in Bijapur district of the state.

Prime Minister Narendra Modi has stated that the success of the security forces shows that the campaign towards rooting out Naxalism is moving in the right direction. Sharing Union Home Minister Amit Shah's social media post, Mr Modi said, Government is fully committed to establishing peace in the Naxal-affected areas and connecting them with the mainstream of development.

In a social media post, Union Home Minister Amit Shah termed this operation as a historic success in the resolve to make India Naxal-free by 31st March next year.

**PARAS NP-I**
**14.05.2025**
**PM-NAXALISM**

Prime Minister Narendra Modi has stated that the success of the security forces shows that the campaign towards rooting out Naxalism is moving in the right direction. Sharing Union Home Minister Amit Shah's social media post, Mr Modi said, Government is fully committed to establishing peace in the Naxal-affected areas and connecting them with the mainstream of development.

**<><>ANUPAM/2223**

**PARAS NP-II 14.05.2025**

**ISRAEL-GAZA**

At least 70 people were reportedly killed in Israeli airstrikes in northern and southern Gaza today. The strikes come a day after Israeli Prime Minister Benjamin Netanyahu said he will not halt Israel’s offensive in the Palestinian territory before armed group Hamas is defeated. According to hospitals and Gaza’s Health Ministry, at least 50 people were killed in strikes around Jabaliya in northern Gaza alone. Hamas had released an Israeli-American hostage on Monday. Israel’s military has warned Jabaliya residents to evacuate yesterday, citing militant infrastructure in the area, including rocket launchers.

The war began when Hamas-led terrorists killed 1,200 people in a 2023 intrusion into southern Israel. <><><>

**SWATI/NET/2242 HRS**

**PARAS NP-II**
**14.05.2025**
**INDIA UN TERROR**

An Indian technical team is in New York and they are interacting today with the Monitoring Team of the 1267 Sanctions Committee and other partner countries in the UN. Sources said, they will also meet UN office of Counter terrorism and Counter Terrorism Committee Executive Directorate.

**<><>ANUPAM/2316**

**Ashwini Vaishnaw**

The government has approved a semiconductor unit to be set up near Jewar airport in Uttar Pradesh. Briefing media in New Delhi yesterday, Information and Broadcasting Minister Ashwini Vaishnaw said, the unit is to be set up under the India Semiconductor Mission with the joint venture of HCL and Foxconn. He said, the plant is designed for 20 thousand wafers per month and the design output capacity is 36 million units per month.

**[S/B-ASHWINI VAISHNAW - INVESTMENT -23 SECS]**

The Minister said, five semiconductor units are already in advanced stages of construction and with this sixth unit, India moves forward in its journey to develop the strategically vital semiconductor industry. He said, students and entrepreneurs in 270 academic institutions and 70 startups are working on world class latest design technologies for developing new products.

Prime Minister Narendra Modi said that the Cabinet decision regarding the establishment of a semiconductor unit in Uttar Pradesh will boost growth and innovation.